# నర్సరీలలో వచ్చే హరితహారం నాటికి మొక్కలను అందుబాటులో ఉంచాలి

**-అదనపు కలెక్టర్ దివాకర**

జగిత్యాల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి) నర్సరీ లలోని మొక్కలను వచ్చే హరితహారం కార్యక్రమం నాటికి మొక్కలు అందుబాటులో ఉంచాలని నిరంతర పారిశుధ్య కార్యక్రమం కొనసాగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు మంగళవారం మెట్ పల్లి మండలంలోని పలు గ్రామాలలోని నర్సరీలు అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు తదితర కార్యక్రమాలను ఆయన పరిశీలించారు ఈసందర్భంగా మెట్పల్లి మండలంలోని పెద్దాపూర్ తెలంగాణ రెసిడెన్షియల్ స్కూలు సందర్శన చేయడం జరిగింది నిర్మాణంలో ఉన్న స్కూల్ భవనాలను త్వరగా పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నాటికి విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది అదే విధంగా చింతల్ పేట చెవుల మద్ది వెల్లుల గ్రామపంచాయతీ నందు నర్సరీలను రోడ్లను డ్రైనేజీలను పరిశీలించడం జరిగింది ప్రతి నర్సరీ నందు 100శాతం మొక్కలు బ్రతికించే విధంగా ప్రతిరోజు మొక్కలకు నిరంతరం వాటరింగ్ చేయాలని.ప్రైమరీ బెడ్లను ఏర్పాటు చేసుకొని షిఫ్టింగ్ గ్రేడింగ్ చేసుకొని మొక్కలు లేని బెడ్స్ నందు



నారును కానీ స్టమ్స్ గాని పెట్టి వచ్చే వర్షాకాలంలోపు అన్ని మొక్కలను పెంచి వచ్చే వర్షాకాలంలోనే హరితహారంనకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించడమైనది అదేవిధంగా గత రెండు వారాలుగా జరుగుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలోని అన్ని రోడ్లను డ్రైనేజీలను నిరంతరం శుభ్రపరచాలని ఎటువంటి పారిశుధ్య లోపాలు లేకుండా చూడాలన్నారు అదేవిధంగా ప్రతిరోజు ఫాగింగ్ చేయించాలని ఆదేశించినైనది చలివేంద్రాల యందు పరిశు భ్రమైన నీటిని పోయించాలని పశువుల తొట్ల నందు పరిశు భ్రమైన నీటిని ఉంచాలని తెలిపారు హిట్ వేవ్స్ దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎండల యందు తిరగకుండా ప్రజలు ఇంటి వద్ద ఉండే విధంగా అత్యవసరమైతే తప్ప ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ప్రజలు ఇంటి వద్ద ఉండే విధంగా మైకు ద్వారా ఆడియో ద్వారా టామ్ టామ్ ద్వారా ప్రజలందరికి తెలియజేయాలని ప్రతి గ్రామ పంచాయతీ నందు 100 ఓఆర్ఏస్ ప్యాకెట్లు స్టాక్ అందుబాటులో ఉంచుకోవాలని గ్రామ పంచాయతీ సిబ్బంది ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు పారిశుధ్య పనులు చేయించాలని ఆదేశించారు ఈకార్యక్రమంలో డిపిఓ దేవరాజ్ ఎంపీఓ మహేశ్వర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు నారాయణ రవి ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

# ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

**-నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ సాధారణ పరిశీలకురాలు అలీస్ వాజ్ ఆర్**



కోరుట్ల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి) త్వరలో జరగనున్న నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు పగటిపర్తిగా చేపట్టాలని నియోజకవర్గ సాధారణ పరిశీలకురాలు అలిస్ వాజ్ ఆర్ అన్నారు మంగళవారం కోరుట్ల జగిత్యాల శాసనసభ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఆమె పరిశీలించారు అనంతరం ఆమె మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని కోరుట్ల జగిత్యాల శాసనసభ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్ రూములను రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఐదు పోలింగ్ కేంద్రాలను పైడిమడుగు గ్రామీణ ప్రాంతంలోని పోలింగ్ కేంద్రాలను కోరుట్ల పట్టణంలోని గౌతమ్ హై స్కూల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రాలను ఆర్డిఓ ఆనంద్ కుమార్ తో కలిసి పరిశీలించారు నిర్వహణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు అనంతరం జగిత్యాల గ్రామీణ మండలం చలిగల్ ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ జిల్లా పరిషత్ హై స్కూల్ లలోని పోలింగ్ కేంద్రాలను ఆర్డిఓపి మధుసూదన్ తో కలిసి పరిచరించారు జగిత్యాల పట్టణంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కమీషనింగ్ హాల్లో పరిశీలపురాలు పరిశీలించారు ఈ కార్యక్రమంలో పరిశీలపురాలు అలీస్ వాజ్ ఆర్ తోపాటు సంబంధిత ఆర్డీవోలు తహసిల్దార్లు కిషన్ రామ్మోహన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# మహాజన్ సంపర్క అభియాన్- ఇంటింటికి బిజెపి

జగిత్యాల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రాయికల్ మండలం అల్లీపూర్ కిష్టంపేట్ గ్రామాలలో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ కి మద్దతుగా దేశంలో నరేంద్ర మోడీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి ఈసందర్భంగా డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల అమల్లో విఫలమైందని కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం హామీ ఏమైందన్నారు జీవన్ రెడ్డి సుదీర్ఘ రాజకీయ కాలంలో నియోజకవర్గంలోని రాయికల్ మండలాన్ని పట్టించుకోలేదనీ ప్రధానంగా అగ్నిమాపక కేంద్రం డిగ్రీ కళాశాల బస్టాండ్ వంటి సమస్యలు పరిష్కరించలేకపోయారన్నారు భారతీయ జనతా పార్టీ



కేంద్రంలో అధికారంలోకి రాగానే ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం శక్తివంతంగా ఎదుగుతుందని ముఖ్యంగా యువత నిరుపేద వర్గాల కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు ముద్ర యోజన స్టార్టప్ డిజిటల్ ఇండియా యువత ఉన్నతమైన చదువుల కోసం ప్రత్యేక పథకాలను చేపట్టిందని పేర్కొన్నారు మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బలపరిచిన నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు ఈకార్యక్రమంలో రాయికల్ మండల బిజెపి అధ్యక్షులు అన్నవేని వేణు అంగడి పరమేశ్వర్ గొడ్డంఢ్ల రాజ గోపాల్ గౌడ్ గొడ్డంఢ్ల రాజ శేఖర్ గౌడ్ ఆవుల రాజశేఖర్ ఆడెపు సురేష్ మేకల శ్రీనివాస్ బోగ హరికృష్ణ ఆడెపు మధు గొడ్డంఢ్ల వనిత తిరుమల సందీప్ గౌడ్ రాచాన్ నరేష్ అనుమల ప్రవీణ్ నాగరాజు మిట్టపల్లి రాజేందర్ నందు జ్ఞానేశ్వర్ తిరుమల దిలీప్ గౌడ్ గొడ్డంఢ్ల శేఖర్ రవి గౌడ్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నేడే కోరుట్లకు సీఎం రేవంత్ రెడ్డి



కోరుట్ల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి) నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డికి మద్దతుగా మే 1వ తేదీ బుధవారం కోరుట్ల పట్టణ పెద్ద గుండు ప్రాంతాన గల వెటర్నరీ కళాశాల ఎదురుగా గల మైదానంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటున్నట్లు పార్టీ ముఖ్య నాయకులు తెలిపారు ఇట్టి భారీ బహిరంగ సభకు నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలోని అన్ని సెగ్మెంట్ల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరిక.

**-పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి కృష్ణారావు**

కోరుట్ల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ పరిధిలోనే కోరుట్ల మండలం చిన్న మెట్పల్లి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరిగాయి సుమారు 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆర్మూర్ గంగాధర్ నాయకత్వంలో జువ్వాడి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కార్యకర్తలందరికీ కూడా ప్రాధాన్యత ఉంటుందని రానున్న



పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంటు స్థానం నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాలని కోరారు నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఎలేటి రాజేందర్రెడ్డి సంధి రెడ్డి తిరుపతిరెడ్డి మామిడి తిరుపతిరెడ్డి నాగులపల్లి రాజేశం కాటిపల్లి అంజయ్య బద్దం సంతోష్ ఎండి ఆసిఫ్ లు భారత రాష్ట్ర సమితి పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు అలాగే భారతీయ జనతా పార్టీ నుంచి వందిరి గంగాధర్ గొల్ల సంఘం పెద్దమనిషి దానరి అంజయ్య లద్దూరి రాజారెడ్డి రమేష్ కురుమ సంఘం పెద్దగిరి సతీష్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజాం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి సరికల నరేష్ కాస సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ ఫలితాలు సాధించిన లిటిల్ జీనియస్ హై స్కూల్ విద్యార్థులు.

**-ఇద్దరు విద్యార్థులు 10 జిపిఏ**



కోరుట్ల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ టీచర్స్ క్లబ్ రోడ్డు లోపల జీనియస్ హై స్కూల్ విద్యార్థులు మంగళవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించారు పాఠశాలకు చెందిన సదబత్తుల అక్షయ గట్ల సాహితీ 10 జిపిఏ సాధించారు ఎనిమిది మంది విద్యార్థులు 9.8 జిపిఏ సాధించారు సదా బత్తుల అక్షయ తల్లిదండ్రులు సద బత్తుల విజయ్ దివ్య గట్ల సాహితి తల్లిదండ్రులు గట్ల అశోక్ భవానీలు తమ పిల్లలు సాధించిన విజయానికి ఆనందం వ్యక్తం చేశారు 37 మంది విద్యార్థులు 9.0 జిపిఏ పైన సాధించారు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్ పాఠశాల ప్రిన్సిపాల్ లు డైరెక్టర్లు ఉపాధ్యాయ బృందం అభినందించారు

# బిజెపి ఇంటింటా ప్రచారం

**-ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించిన గోపాల్ రెడ్డి**
**-కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిగా బండి సంజయ్ కుమార్ ని గెలిపించాలి...**
**-ఓటర్లను అభ్యర్థించిన గోపాల్ రెడ్డి**

కోరుట్ల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కు మద్దతుగా కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలోని 51వ బూతులో ఇంటింటా ప్రచారం నిర్వహించిన భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడివల్లి గోపాల్ రెడ్డి అనంతరం కథలాపూర్ మండలం పోతారం గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి వారితో మాట్లాడారు అనంతరం ఆయన మాట్లాడుతూ నారీ శక్తి వందన్ పేరుతో నరేంద్ర మోడీ మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించి మహిళలను అన్ని రంగాల్లో ముందుకు వెళ్లడానికి వీలు కల్పించారన్నారు అదేవిధంగా గ్రామీణ మహిళలకు చిన్న చిన్న పరిశ్రమలు చిరు వ్యాపారాలు చేసుకొనుటకు బ్యాంకుల



నుండి రుణాలను తక్కువ వడ్డీకి ఇస్తున్నారని ఇలాంటి కార్యక్రమాలు గత పది సంవత్సరాల్లో అనేకంగా తీసుకువచ్చారని రానున్న రోజుల్లో నరేంద్ర మోడీని మూడవసారి ప్రధాన మంత్రిగా చూడాలంటే కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా బండి సంజయ్ కుమార్ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు మే 13న జరిగే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి బండి సంజయ్ కుమార్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన మాట తప్పిందన్నారు ప్రతి మహిళకు 2500 అకౌంట్ లో వేస్తామని చెప్పి మోసం చేసిందని కావున బిజెపికి ఓటు వేసి గెలిపించాలని గోపాల్ రెడ్డి కోరారు ఈకార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జలంధర్ రెడ్డి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు బండ అంజయ్య నరేష్ విడుగు ఆనంద రెడ్డి జిల్లా సత్యం కాసోజు ప్రతాప్ లోక్యా నాయక్ రాజ మల్లయ్య రాజం తదితరులు పాల్గొన్నారు

# జీవన్ రెడ్డి గెలుపు కోసం బీరప్ప స్వామికి ముడుపులు కట్టిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి) మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ కోరుట్ల నియోజకవర్గం చిన్న మెట్పల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన బీరప్ప స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ముడుపులు కట్టారు అనంతరం బీరప్ప పట్నాల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడ కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ నియోజకవర్గ యువజన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆర్మూర్ గంగాధర్ కూర్మా ఎర్రన్న మల్లయ్య మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బొల్లి నర్సయ్య ఎండి రహీం సంధి రెడ్డి అనంతరెడ్డి నాగులపల్లి జైరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బలరాం నాయక్ బారీ మెజారిటీతో గెలిపించండి



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ /( వుదయం ప్రతినిధి) డోర్నకల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కాలా సుమేర్ జైన్ అధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహించారు ..ఈ సందర్భంగా కాలా సుమేర్ జైన్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి, బిజెపి పార్టీకి, ఓటు అడిగే హక్కు లేదని అయిన అన్నారు... తొమ్మిది సంవత్సరాలుగా మాలోత్ కవిత, అజ్మీర సీతారాం నాయక్, ఒకే పార్టీలో ఉండి వారి సొంత ప్రయోజనాల కోసం పాటుపడ్డారు తప్ప అభివృద్ధి చేయలేదని పేర్కొన్నారు.. భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, గెలుపు ఖాయమని జోస్యం చెప్పారు.. ఈ కార్యక్రమంలో డోర్నకల్ రజక సంఘం మండల అధ్యక్షుడు కొలిపాక విజయ్, ప్రవీణ్, రవీందర్, ఖాసిం,సర్వయ్య, సిపిఎం మండల కార్యదర్శి శీను, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# అడ్లూరి లక్ష్మణ్ కు సన్మానం



కోరుట్ల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ కేంద్రం పెద్ద గుండు సమీపానగల వెటర్నరీ కళాశాల ఎదురుగా గల మైదానంలో బుధవారం జరగబోయే జన జాతర సభ సమీకరణ సందర్భంగా మెట్పల్లి పట్టణంలో గల టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసానికి విచ్చేసిన ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మెట్పల్లి పట్టణ మాజీ అధ్యక్షులు మహ్మద్ ఖుతుబోద్దీన్ ఈ కార్యక్రమంలో కల్వకుంట్ల సుజిత్ రావు తో పాటు కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహ్మద్ ఖుతుబోద్దీన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు బైరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# ఊట్పల్లిలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం.

**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి...**
**-ఓటర్లను అభ్యర్థించిన చెదలు సత్యనారాయణ**

కోరుట్ల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం ఊట్పల్లి గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చెదలు సత్యనారాయణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బలపరిచిన అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు విద్యావంతుడు మృదుస్వభావి రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి అలాంటి వ్యక్తిని మనం గెలిపించుకుంటే అభివృద్ధి జరుగుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు



అభ్యర్థి రాజేందర్రావు చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల వరకు ఆగస్టు 15 లోపల రైతు రుణమాఫీ జరుగుతుందని చెప్పారు స్థానికులు ఆర్టీసీ బస్సు గురించి అడగగా అధికారులతో మాట్లాడి తప్పకుండా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి కృష్ణా మహేష్ గంగాధర్ చౌదరి సంతోష్ పులి హరిప్రసాద్ మాజీ సర్పంచ్ పోదాం రాజేశం మాజీ ఎంపిటిసి రాపల్లి బక్కన్న యూత్ కాంగ్రెస్ నాయకులు శేఖర్ స్థానిక నాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# పదవి విరమణ పొందిన పోలీసు అధికారుల సేవలు స్ఫూర్తివంతం.

**-పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్ష...**
**-అదనపు ఎస్పీ వినోద్ కుమార్**





జగిత్యాల ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) విధి నిర్వహణలో అందరి మన్ననలు పొంది పదవి విరమణ పొందిన పిసిఆర్ ఎస్సై బి రమేష్ నీ శాలువా పూలమాలతో సత్కరించి జ్ఞాపకాలు అందజేసిన అదనకు ఎస్పీ వినోద్ కుమార్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో మంగళవారం జరిగిన పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు ఎస్పీ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలు అందించడం ఎంతో గర్వకారణం అన్నారు ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పదు అన్నారు సుమారు 41 సంవత్సరాల సర్వీస్ పూర్తిచేసిన ఎస్సై రమేష్ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం సేవలో భవిష్యత్తు తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని తెలిపారు పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు ఈకార్యక్రమంలో ఆర్ఐ జానీమియా ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ ఆర్ఎస్ఐ లు కృష్ణ వినోద్ రెడ్డి పిసిఆర్ సిబ్బంది పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సభా స్థలి సందర్శన.

**-మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి...**
**-ఎమ్మెల్సీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి...**
**-ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్...**
**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

కోరుట్ల ఏప్రిల్ 39 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మే 1వ తేదీన జరగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ వేదికను ఏర్పాట్లను మంగళవారం మాజీమంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ ఎమ్మెల్సీ నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి లతో కలిసి పరిశీలించారు కోరుట్ల పట్టణ



శివారు పెద్ద గుండు సమీపాన గల ప్రభుత్వ పశు వైద్య కళాశాల ఎదురుగా జాతీయ రహదారి పక్కన గల మైదానంలో ఏర్పాటుచేసిన సభా వేదిక ఏర్పాట్లను పరిశీలించారు అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా ధర్మపురి అరవింద్ ఐదు సంవత్సరాల తన పదవీకాలంలో ఏ ఒక్క రోజైనా నిజామాబాద్ పార్లమెంటు అభివృద్ధి సంక్షేమం కోసం ఎన్ని నిధులు తీసుకువచ్చారో ఎలాంటి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు కేవలం దేవుని పేరు చెప్పి ఓట్లు అడగడం సరైనది కాదన్నారు దేవుడు గుడిలో ఉండాలి భక్తి గుండెల్లో ఉండాలని అన్నారు అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రజా నాయకుడు జీవన్ రెడ్డిని పార్లమెంటు అభ్యర్థిగా గెలిపించుకుంటే ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడమే కాకుండా రైతుల సమస్యల పోరాడుతారన్నారు కావున అలాంటి వ్యక్తిని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని ముఖ్యమంత్రి బహిరంగ



సభకు ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు చెన్నమనేని శ్రీనివాస్ రావు జంగిలి వెంకటి కొమిరెడ్డి లింగారెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి యూత్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి వాకిటి సత్యం రెడ్డి కాంగ్రెస్ కోరుట్ల పట్టణ అధ్యక్షులు రిజ్వాన్ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం మోర్తాడ్ లక్ష్మీనారాయణ పేస్ చైర్మన్ రెడ్డి ఎలిశెట్టి భూమారెడ్డి నాయకులు ఎంబేరి సత్యనారాయణ పుప్పాల ప్రభాకర్ కర్ణాకర్ హమీద్ సోగ్రాభి అక్బర్ బలిజ శివ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సభాస్థలి ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ.





కోరుట్ల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ పెద్ద గుండు సమీపానగల వెటర్నరీ కళాశాల ఎదురుగా గల మైదానంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాటుచేసిన సభాస్థలి హెలిప్యాడ్ విఐపి పార్కింగ్ ట్రాఫిక్ రూటు సభాస్థలికి వచ్చి వెళ్లే దారుణాలు జనరల్ పార్కింగ్ ప్రదేశాలను జిల్లా సూపరిటెంట్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ రిష్లస్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తో కలిసి మంగళవారం పరిశీలించారు అనంతరం బందోబస్తు పరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సంప్రీత్ సింగ్ తో పాటు డిఎస్పీ ఉమామహేశ్వరరావు సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ సురేష్ సబ్ ఇన్స్పెక్టర్లు చిరంజీవి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# పది ఫలితాల్లో బీసీ గురుకుల విద్యార్థుల ప్రభంజనం





జగిత్యాల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి) 10వ తరగతి ఫలితాల్లో లక్ష్మీపూర్ లోని మహాత్మా జ్యోతిబాపులే బిసి బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారని గత సంవత్సర ఫలితాకంటే మెరుగైన ఫలితమని ఆ పాఠశాల ప్రిన్సిపల్ మమత పేర్కొన్నారు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ ఏడాది 10వ తరగతి పరీక్షలకు తమ పాఠశాల నుంచి 71 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరుకాగా ఇందులో సీహెచ్ మోక్షిత ఏ సహస్ర లు 10 జిపిఏ సాధించగా నలుగురు 9.8 ముగ్గురు 9.7 ఆరుగురు 9.5,9.3 సాధించారని ఐదుగురు 9 జిపిఏ సాధించడం జరిగిందని ప్రిన్సిపల్ మమత పేర్కొన్నారు పాఠశాల నుంచి పది పరీక్షలకు హాజరైన మిగతా 45 మంది విద్యార్థినులు ఉత్తీర్ణులయ్యారని మొత్తంగా హాజరైన 71 మంది విద్యార్థినులు ఉత్తీర్ణులై వందశాతం రిజల్ట్ రావడం శుభపరిణామమని ప్రిన్సిపల్ పేర్కొన్నారు గత ఏడాది కంటే ఈ సారి ఉత్తీర్ణత వందశాతానికి చేరిందని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మమత విద్యార్థినులను అభినందించారు

# పది ఫలితాలలో సాయి మెరిట్ ప్రభంజనం.







మధిర, ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి):::పదవ తరగతి ఫలితాలలో ముదిగొండ మండల పరిధిలోని కమలాపురం సాయి మెరిట్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు పి. నవీన్ కుమార్, బి. వంశీ 10/10 జిపిఎ సాధించి ముదిగొండ మండలంలో ప్రథమ స్థానాన్నికైవసం చేసుకున్నారు. ద్వితీయ స్థానంలో పి. లోకేష్ 9.8/10.జిపిఎ, తృతీయ స్థానంలో జి చందు, ఈ మహేష్ 9.7/10 జిపిఎ సాధించారు. మొత్తం 30 కి 30 మంది. విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు సాయి మెరిట్ పాఠశాల కరస్పాడెంట్ కందుల శంకరయ్య తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు అత్యుత్తమ ఫలితాలు కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిచారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూరంపల్లి, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు నారాయణరావు, శ్రీనివాసరావు, నాగ భిక్షం సుధాకర్ తదితరులు పాల్గోన్నారు.

# ఐడిఓసి లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఎన్నికల కంట్రోల్ రూం సందర్శన.







జగిత్యాల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి) ఐడిఓసి లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఎన్నికల కంట్రోల్ రూం 1950 ఫిర్యాదుల విభాగం లను జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తో కలిసి నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సాధారణ పరిశీలకురాలు అలిన్ వాజ్ ఆర్ లు పరిశీలించారు ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు జగిత్యాల ఆర్డీఓ వి మధుసూదన్ కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంతు రావు జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్ భీమ్ కుమార్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు హకీమ్ తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన చల్మెడ లక్ష్మీనర్సింహారావు



కోరుట్ల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి) మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త నర్సయ్య తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన భారత రాష్ట్ర సమితి పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు ఈ పరామర్శ లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు మండల అధ్యక్షులు సత్తిరెడ్డి సీనియర్ నాయకులు గూడూరు ప్రవీణ్ మండల పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ఎంపీటీసీ లు అజిత్ రావు అంకం సాగర్ రాజేశ్వర్ రెడ్డి గంగారెడ్డి భూమరెడ్డి ప్రణయ్ రెడ్డి మాజీ సర్పంచ్ సురేష్ లక్మిరాజం అభిలాష్ సంపత్ నాయకులు అంగడి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

# రక్త దానం ప్రాణదానం... కోరుట్ల సేవాదల్

కోరుట్ల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని శివసాయి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సదుల సత్తయ్య (80సంవత్సరాలు) అనే వ్యక్తికి ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరం అవ్వగా కోరుట్ల సేవాదల్ అధ్యక్షులు పుప్పాల నాగరాజు ద్వారా విషయం తెలుసుకున్న ఎండి మాజిద్ (కార్ ఈసిఏం వర్క్) 25వ సారి తన రక్తాన్ని దానం చేయడం జరిగింది ఈ సందర్భంగా రక్తదానం చేసిన మాజిద్ ని వైద్యులు హాస్పిటల్ సిబ్బంది రోగి బంధువులు తదితరులు అభినందించారు

# ఆర్ఆర్ఆర్ ప్రభం'జనం'



పాలేరు ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి)::::సీపీఐ, సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ.. కూసుమంచి లో మంగళవారం నిర్వహించిన రోడ్ షో, కార్నర్ సభ కు విశేష జనాదరణ లభించింది. ప్రధాన సెంటర్ మొత్తం ప్రజలతో పార్టీ శ్రేణులతో నిండింది. ఇటు ఖమ్మం రోడ్, అటు సూర్యాపేట , నేలకొండపల్లి రహదారులతో కూడిన సెంటర్లో ఎటు చూసినా..ప్రజా జాతర సందోహమే. రామ సహాయం రఘురాం రెడ్డి (ఆర్ ఆర్ ఆర్) ప్రభంజనం కనిపించింది.

# అధికారులు ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి.

ఖమ్మం, ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి)::: అధికారులు శిక్షణను సద్వినియోగం చేసుకొని, ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే, రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ లు అన్నారు. మంగళవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ అండ్ బిజి ఎన్ఆర్ ప్రభుత్వ కళాశాలల్లో పీవో, ఏపీవో, ఓపివోలకు విధులపై చేపట్టిన శిక్షణా కార్యక్రమాన్ని ఎన్నికల పరిశీలకులు, రిటర్నింగ్ అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పీవో, ఏపీవో, ఓపివోలు ఒక టీమ్ ల పూర్తి అవగాహనతో పనిచేయాలన్నారు. పోలింగ్, పోలింగ్ యంత్రాల నిర్వహణపై పూర్తి అవగాహన కల్గి వుండాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లపై ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటించాలన్నారు. ఎన్నికల అధికారులు, బ్యాలెట్ యూనిట్, ఏజెంట్ ల సీటింగ్ నమూనా మేరకు చేపట్టాలన్నారు. పోలింగ్ యంత్రాల సమస్యలు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. మాక్ పోలింగ్, పోలింగ్ సందర్భంలో సాంకేతిక సమస్యలు



ఎదురయినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ అధికారులు-1, 2, 3 లు ఎన్నికల సందర్భంలో ఏ ఏ విధులు నిర్వర్తించాలో మార్గదర్శకాల మేరకు నడుచుకోవాలన్నారు. మాక్ పోల్ పూర్తయ్యాక తప్పనిసరిగా క్లియర్ చేయాలన్నారు. బూత్ ఆక్రమణ, అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఎవరిని అనుమతించాలి, క్యూ నిర్వహణ ఎలా చేయాలి, ఓటర్ల గుర్తింపు ఏ విధంగా చేపట్టాలి, ఓటింగ్ తర్వాత క్లోజ్ బటన్, ఓటింగ్ యంత్రాల సీలింగ్, ఎన్నికల పత్రాల సీలింగ్, చట్టబద్ధమైన ఫారాలు పూరింపులపై అవగాహన కల్గివుండాలని వారు అన్నారు. ఎన్నికల సంఘం చే జారీచేసిన పీవో హ్యాండ్ బుక్, పూర్తిగా చదివి, ఏ సమయంలో ఏం చేయాలి తూ.చ. తప్పకుండా పాటించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పవర్ పాయిట్ ప్రజంటేషన్ ద్వారా పోలింగ్ అధికారుల విధులు, భాధ్యతలపై పూర్తి అవగాహన కల్పించారు. ఓటింగ్ యంత్రాలపై హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఓటు హక్కు ఉన్న పోలింగ్ సిబ్బందికి ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ అందజేస్తున్నట్లు, దీనితో, ఆయా సిబ్బంది, వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. ఇతర నియోజకవర్గాల్లో ఓటుహక్కు ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ జారీచేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు ఎల్. రాజేందర్, మధు, మాస్టర్ ట్రేయినర్లు శ్రీరామ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శిక్షణ నోడల్ అధికారి అలీం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ తోనే ఈదేశ అభివృద్ధి సాధ్యం

- మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని భారీ మెజార్టీ తో గెలిపించాలి
- మోడీ దేవుళ్ళను గుళ్లను నమ్ముకుంటే కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్ముకుంది
- బిఆర్ఎస్,బిజెపి ల నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిక వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట
-పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క



ములుగు, ఏప్రిల్ 30, టవు దయం, ప్రతినిధి మంగళవారం రోజు ములుగు జిల్లా కేంద్రములో ములుగు మండలం బరిగలోనిపల్లి గ్రామానికి చెందిన బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు చెందిన కాయిత మొగిలి,కాయిత రాజురానబోయిన నారాయణ స్వామి,మాజీ ఉప సర్పంచులుకాయిత రాజయ్య,వైనాల రమేష్,పులి భద్రయ్య చిలుక సురేష్ లతో పాటు 50 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరిక వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు ఈ సందర్భంగా మాట్లాడుతూఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు పేదల కోసం పొట్లాడే రాహుల్ గాంధీ బడ వ్యాపారులకు ప్రజా ధనాన్ని దోచిపెట్టే నరేంద్ర మోడీ కి మధ్య జరుగుతున్న ఎన్నికలు లక్షల కోట్ల రూపాయలు పేదల దగ్గర పన్నుల పేరుతో వసూలు చేసి కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేసిన మోడీ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని రాహుల్ గాంధీకావాలనుకుంటే యూపీఏ %ఖూూ% పదేళ్ల కాలంలోనే ప్రధానమంత్రి అయ్యేవారని, కానీ ఏనాడూ ఆయన పదవిని ప్రేమించలేదని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజలను ప్రేమించడం, ప్రజలందరిని కలిపి ఉంచడమే ఆయన లక్ష్యమన్నారు కావున ప్రజలు ప్రజాస్వామిక వాదులు యువకులు విద్యార్థులు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గారికి ఓటు వేసి రాహుల్ గాంధీ గారికి తోడుగా పార్లమెంట్ కు పంపాలి అని సీతక్క గారు అన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ములుగు జిల్లా ఎక్కడికి పోదు

**-జిల్లా అభివృద్ధి లో వెనక్కి పోయేది లేదులి**
**-ములుగు జిల్లాని తరలించడం పూర్తి దుష్ప్రచారం.**
**- .పోరాటాల ద్వారా సాధించుకున్న ములుగు జిల్లా ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం .... సీతక్క**



ములుగు, ఏప్రిల్ 30 వు దయం. ప్రతినిధి ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న ములుగు జిల్లాను ఎక్కడికి పోనిచ్చేది లేదని ములుగు జిల్లా తరలిపోతుందంటూ విపక్షాలు చేస్తున్న ప్రచారం అది దుష్ప్రచారం అని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలోములుగు జిల్లా సాధన కోసం ఆరోజు సబ్బండ వర్గాల ప్రజలు.... స్థానిక జర్నలిస్టులు... ఏకమై ములుగు జిల్లా ఏర్పాటు కోసం పోరాటాలు చేసి సాధించుకున్నాం అని ఈ జిల్లా పోతుంది అని ప్రతి పక్షాలు ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారు అని ప్రజలు వాళ్ళు చెప్పే మాటలను నమ్మద్దు అని ఆమె అన్నారు.గత ప్రభుత్వం ములుగు జిల్లా జీవో జారీ చేసినప్పటికీ నూతన ప్రభుత్వంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో ములుగు జిల్లాకు కావలసిన విధులను నిధులను కేటాయిస్తూ నూతనంగా ఏర్పడిన మల్లంపల్లి మండలం లో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుందాం అనికాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ములుగు జిల్లాను తరలిస్తున్నారని ప్రతిపక్ష పార్టీలు దృశప్రచారం చేస్తున్నారు. నాడు జిల్లా సాధన కోసం పోరాడిన క్రమంలో స్థానిక శాసన సభ్యురాలుగా గతం నుంచి కూడా జిల్లా ఏర్పాటుకు ఎనలేని కృషి పోరాటాలు చేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ ఏ రోజు కూడా ములుగు జిల్లాను తరలించే ఆలోచన చెయ్యలేదనివెనుకబడిన జిల్లా గా ఉన్న ములుగు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం మరియు రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ముందు వెళ్తాం. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు నాయకులు తమ వైఖరిని మార్చుకొని అభివృద్ధిలో మాతో కలిసి రావాలని పిలుపునిచ్చారు అన్నారుప్రజల ఆకాంక్ష మేరకు మల్లంపల్లి మండలం కోసం గెజిట్ రాగానే మండలంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ములుగు జిల్లా ఏర్పాటు పోరాటంలో నాడు రేవంత్ రెడ్డి గారు మద్దతుగా తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేవలం రెండు రోజుల ముందు తమ యొక్క స్వలాభం కోసం ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ మరియు మల్లంపల్లి మండలం గా ప్రకటించినప్పటికీ ఏటువంటి జీవో గాని గెజిట్ గాని లేకుండా కేవలం సభలకే పరిమితం చేసిన గత ప్రభుత్వం. రానున్న రోజుల్లో ప్రజల సౌకర్యార్థం ములుగు జిల్లా అభివృద్ధి నూతన రెవెన్యూ డివిజన్ గా ఏటూరు నాగారం నూతన మండలంలో మల్లంపల్లిని ఏర్పాటు చేసి అభివృద్ధి చేసే బాధ్యత నాది అని ఈ బాధ్యతలో ప్రభుత్వం కూడా కీలకపాత్ర పోషిస్తుంది అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి లాళ్లలోనే పార్లమెంటు ఎన్నికలు రావడం తద్వారా ఎన్నికల నియమావళికి ప్రభుత్వం లోబడి ఉండడం చేత పలు కీలక అంశాలపై ఎటువంటి నిర్ణయాలు తీసుకోలేకపోతున్నామని ఎన్నికల సమరం పూర్తి అయిన మరుక్షణమే ములుగు జిల్లాకు సంబంధించిన అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతంగం ఎవరు అపోహలకు పోవద్దని కోరారు రానున్న రోజుల్లో నాటి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఇప్పటికే రైతుబంధు దఫాలుగా వేస్తున్న క్రమంలో ప్రతిపక్ష పార్టీలు అవాకులు సేవాకుల కురిపిస్తున్నారు రానున్న ఆగస్టు నెలలో రైతు రుణమాఫీ చేసి రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని నిరూపిస్తామన్నారు.

# డోర్నకల్ సెయింట్ ఆగ్నెస్ ప్రభంజనం




మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/ (వుదయం ప్రతినిధి) డోర్నకల్ మండలంలోని సెయింట్ ఆగ్నెస్ హై స్కూల్ 100% ఉత్తీర్ణతతో ఎదురులేని ప్రభంజనం సృష్టించింది. ప్రిన్సిపల్ హెలెన్ రాణి మాట్లాడుతూ.. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో నోటి శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. 10/10 లు ఇద్దరు విద్యార్థులకు వచ్చినట్లు తెలిపారు. 9.0 పదుల సంఖ్యలో వచ్చినట్లు తెలియజేశారు.టపాసులు కాల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆంటోనీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలన వైపు అడుగులు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- ములుగు జిల్లా అభివృద్ధి లో వెనక్కి పోయేది లేదు**
**- ములుగు జిల్లాని తరలించడం పూర్తి దుష్ప్రచారం...**
**- పోరాటాల ద్వారా సాధించుకున్న ములుగు జిల్లా ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం**
**- రానున్న రోజుల్లో రాష్ట్రంలో ప్రతి సంక్షేమ ఫలాలు అభివృద్ధి కార్యక్రమాలుజరుగుతాయి..**
**-రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**

ములుగు, ఏప్రిల్ 30, టవు దయం. ప్రతినిధి మంగళవారం.అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ ఫలాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుందని లిరాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అననూయ నీతక్కలి గారు అన్నారు ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో రైతుల రుణమాఫీ, రైతులకు వ్యవసాయ ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు,విద్యార్థులకు ఫీజు రియింబర్స్,వైద్య విధానంలో ఉన్నత ఫలాలను అందించిన ప్రభుత్వమని అన్నారు.రానున్న ఎన్నికల్లో ఓడిపోతామని బిజెపి పార్టీ ఇప్పటికే ఓడిపోయి ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రజా పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారాలు చేస్తున్నాయని వారు మండిపడ్డారు. ఈరోజు రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో నాడు ఎన్నికలు ఇచ్చిన అన్ని గ్యారెంటీలను అమలు చేస్తూ ప్రజలకు వారధిగా నిలుస్తున్నామని వారు తెలిపారు.ఐలుగు జిల్లా తరలింపు పై.. ములుగు జిల్లా సాధన కోసం ఆరోజు సబ్బండ వర్గాల ప్రజలు ఏకమై ములుగు జిల్లా ఏర్పాటు కోసం పోరాటాలు చేసి సాధించుకున్నాం అని ఈ జిల్లా పోతుంది అని ప్రతి పక్షాలు ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారు అని ప్రజలు వాళ్ళు చెప్పే మాటలను నమ్మద్దు అని గత ప్రభుత్వం ములుగు జిల్లా జీవో జారీ చేసినప్పటికీ నూతన ప్రభుత్వంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో ములుగు జిల్లాకు కావలసిన విధులను నిధులను కేటాయిస్తూ నూతనంగా ఏర్పడిన మల్లంపల్లి మండలం లో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుందాం అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే





ములుగు జిల్లాను తరలిస్తున్నారని ప్రతిపక్ష పార్టీలు దృశప్రచారం చేస్తున్నారు నాడు జిల్లా సాధన కోసం పోరాడిన క్రమంలో స్థానిక శాసన సభ్యురాలుగా గతం నుంచి కూడా జిల్లా ఏర్పాటుకు ఎనలేని కృషి పోరాటాలు చేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ ఏ రోజు కూడా ములుగు జిల్లాను తరలించే ఆలోచన చెయ్యలేదని వెనుకబడిన జిల్లా గా ఉన్న ములుగు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం మరియు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందు వెళ్తాం. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు నాయకులు తమ వైఖరిని మార్చుకొని అభివృద్ధిలో మాతో కలిసి రావాలని పిలుపునిచ్చారు అన్నారుప్రజల ఆకాంక్ష మేరకు మల్లంపల్లి మండలం కోసం గెజిట్ రాగానే మండలంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ములుగు జిల్లా ఏర్పాటు పోరాటంలో నాడు రేవంత్ రెడ్డి మద్దతుగా తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేవలం రెండు రోజుల ముందు తమ యొక్క స్వలాభం కోసం ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ మరియు మల్లంపల్లి మండలం గా ప్రకటించినప్పటికీ ఏటువంటి జీవో గాని గెజిట్ గాని లేకుండా కేవలం సభలకే పరిమితం చేసిన గత ప్రభుత్వం. రానున్న రోజుల్లో ప్రజల సౌకర్యార్థం ములుగు జిల్లా అభివృద్ధి నూతన రెవెన్యూ డివిజన్ గా ఏటూరు నాగారం నూతన మండలంలో మల్లంపల్లిని ఏర్పాటు చేసి అభివృద్ధి చేసే బాధ్యత నాది అని ఈ బాధ్యతలో ప్రభుత్వం కూడా కీలకపాత్ర పోషిస్తుంది అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి లాళ్లలోనే పార్లమెంటు ఎన్నికలు రావడం తద్వారా ఎన్నికల నియమావళికి ప్రభుత్వం లోబడి ఉండడం చేత పలు కీలక అంశాలపై ఎటువంటి నిర్ణయాలు తీసుకోలేకపోతున్నామని ఎన్నికల సమరం పూర్తి అయిన మరుక్షణమే ములుగు జిల్లాకు సంబంధించిన అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతంగం ఎవరు కూడా ఆ పువ్వులకు కానీ అనుమానాలకు గాని తాగు ఇవ్వకుండా నిష్పష్టంగా ఉండాలని వారు కోరారు రానున్న రోజుల్లో నాటి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఇప్పటికే రైతుబంధు దఫాలుగా వేస్తున్న క్రమంలో ప్రతిపక్ష పార్టీలు అవాకులు సేవాకుల కురిపిస్తున్నారు రానున్న ఆగస్టు నెలలో రైతు రుణమాఫీ చేసి రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని నిరూపిస్తామన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ పార్టీ కాబట్టి మరోసారి రైతులకు రుణమాఫీ కావాలి అంటే రైతులకు రుణాలు మళ్లీ తీసుకోని ఇవ్వాలి అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతో సాధ్యమేనని మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర రైతాంగం ప్రజానికం మాకు పట్టం కట్టారని వారు మరొకసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా,గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు అన్నారు

# డోర్నకల్ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/వుదయం ప్రతినిధి డోర్నకల్ టౌన్ పార్టీ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్ మరియు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో డోర్నకల్ పట్టణంలోని బీఆరెస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించిన డోర్నకల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ సీతారాం రెడ్డి గారు,డోర్నకల్ మండల కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో హమాలీ 1వ ముఠా నాయకుడు ముత్తయ్య,2వ ముఠా నాయకుడు సమ్మయ్య,3వ ముఠా నాగేశ్వరావు,4వ ముఠా నాయకుడు క్రిష్ణ మరియు యూనియన్ నాయకులు 100 మందికి పైగా బీఆరెస్ పార్టీ నేతలు కాంగ్రెస్ చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత జాతికి వెంటనే క్షమాపణ చెప్పాలి

మానకొండూర్ (వుదయం ప్రతినిధి): తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దళిత సమ్మేళనంలో దళితులను ఉద్దేశించి మాట్లాడుతూ కవ్వంపల్లి ప్రకాష్ అనే వ్యక్తి దళిత జాతిని ఉద్దేశించి అవమానకరమైన మాటలు మాట్లాడినందున అట్టి మాటలు వెనక్కి తీసుకొని వెంటనే దళిత జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు అంటే ఓట్లు అమ్ముకునే జాతిగా అభివర్ణించడం ఓ దళితుడిగా మీరు మాట్లాడడం శోచనీయమని అన్నారు. మీలాంటి మాటల వల్ల సమాజంలో మన జాతి యొక్క పరువు మంట కలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో దళితులు అంటరానితనం, అస్పృశ్యత అనేవి ఇప్పుడిప్పుడే దూరం అవుతున్న తరుణంలో మన జాతి పట్ల ఇంకా అదే రకంగా మాట్లాడుటం సిగ్గుచేటు అన్నారు అంతే కాకుండా దళిత జాతి పట్ల అవహేళనంగా మాట్లాడిన మాటలు వెంటనే వెనక్కి తీసుకొని దళిత జాతికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# అబద్ధపు హామీలతో కాంగ్రెస్ మోసం

## వేలేటి రాధాకృష్ణ శర్మ



కొండపాక/వుదయం:
రాష్ట్రంలో దొంగలు పడ్డ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఉన్నదని,ఆచరణ సాధ్యం కాని 420 హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి గెలిచిందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని బందారం,రాంపల్లి గ్రామాలలో బారాస మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో భాగంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు అని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు పాలన అందించడంలో విఫలమైందన్నారు.రేవంత్‌రెడ్డి ఒక ఝూటాకోర్ అని ధ్వజమెత్తారు. పది ఏళ్ల కేసీఆర్ పరిపాలనలో సబండవర్ణాల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. రాష్ట్రంలో మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ, దేశంలో



ప్రజలను మోసం చేస్తున్న బిజెపి పార్టీలను ఎండగట్టి ప్రజలకు న్యాయం జరిగేలా ఉండాలంటే బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. 100 కోట్ల రూపాయల సొంత నిధులతో పేద ప్రజల కోసం ట్రస్ట్ ఏర్పాటు చేస్తారని శ్రీకారం చుట్టిన వెంకట్రాం రెడ్డికి ప్రజల మద్దతు ఉంటుందన్నారు. వెంకట్రాం రెడ్డి విద్యావంతుడు చదువుకున్న వ్యక్తి సమాజం ప్రజల పట్ల పూర్తిగా అవగాహన కలిగిన వ్యక్తి అన్నారు. ఇక్కడి ప్రాంత ప్రజల కోసం పార్లమెంట్ లో అనర్గళంగా కొట్లాడి మెదక్ పార్లమెంటుకు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి దోహదపడుతుందన్నారు. ప్రచారంలో భాగంగా గడపగడపకు ప్రజలు బిఆర్ఎస్ కె మా మద్దతు అని తెలుపుతున్నారనీ అన్నారు.కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్,రైబాస మాజీ మండల కోఆర్డినేటర్ దుర్గయ్య, మాజీ ఎంపీపీలు బొద్దుల కనకయ్య,రాధా కిషన్ రెడ్డి,నాయకులు జైపాల్ రెడ్డి,గురజాడ బాలాజీ,మంద శ్రీనివాస్ రెడ్డి,దోమల ఎల్లం,నీల వెంకటేష్,కోడెల మల్లేశం,పెరుగు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల కోసం పోరాడుతున్న వ్యక్తులకు వారి కలలను సాకారం చేస్తా

### జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాల స్వతంత్ర అభ్యర్థి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్..



సంగారెడ్డి ఏప్రిల్ 30 ()బీసంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణ స్థానిక కార్యాలయంలో కార్యకర్తల సమక్షంలో పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నిర్వహించిన సమావేశంలో జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాల నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ ల లోని 14 నియోజకవర్గాలలో ప్రజలకు ధైర్యాన్ని నింపిన, భరోసా చెప్పిన చెరుకు రైతు గుర్తు ఈరోజు మళ్లీ జహీరాబాద్ మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలకు ధైర్యాన్ని ఇవ్వడానికి , రైతులకు భరోసా ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి, హక్కుల కోసం పోరాడుతున్న వ్యక్తులకు వారి కలలను సాకారం చేయడానికి జహీరాబాద్ ,మెదక్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా చెరుకు రైతు గుర్తుతో బరిలో ఉన్న న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ పటిష్టమైన నిర్ణయాలతో జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాల ప్రజలకు సంపూర్ణ న్యాయం చేస్తానని తెలియజేశారు. ఈ యొక్క సమావేశంలో శ్రీ నూతన గౌడ సంఘం యూత్ ప్రెసిడెంట్ ఎర్ర విగ్నేశ్వర్ గౌడ్, ప్రముఖ నాయకుడు లక్ష్మణ్, బీసీ సంఘం నాయకులు గోపాల్ నేత, ప్రశాంత్,కోవూరి శ్రీనివాస్ గౌడ్, సయ్యద్ మజార్ మరియు యువ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పదిలో శత శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు..





కొండపాక/వుదయం:
పదవ తరగతి పరీక్ష ఫలితాలు మంగళవారం వెలువడింది. కొండపాక మండలంలోని పదవ తరగతి విద్యార్థులు 450 మంది పరీక్షలు రాయగా 450 మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.మండలంలోని కొండపాక బాలికల పాఠశాలలో వైష్ణవి, మర్పడగా పాఠశాలలో ముబిన్ లు 10 జిపిఏ సాధించారు. ఇద్దరు విద్యార్థులకు 10 జిపిఏ రావడం పట్ల ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

# ఫుట్ బాల్ వేసవి శిక్షణ శిబిరన్ని సద్వినియోగం చేసుకోండి.



కొండపాక/వుదయం:
వేసవి కాలంలో పిల్లలకు మానసికోల్లాసం, గ్రామీణ క్రీడాకారులలో క్రీడల పట్ల ఆసక్తితో పెంపొందిచుటకు జిల్లా క్రీడలు, యువజన శాఖ సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో శిక్షణ శిబిర ఇంచార్జ్ ఎండి అజార్ షరీఫ్ తెలిపారు.వేసవి క్రీడా శిక్షణ శిభిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు ఇందులో భాగంగా ఫుట్బాల్ క్రీడలో నైపుణ్యం పెంపొందించేందుకు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని దుద్దెడ గ్రామంలో శిక్షణ శిభిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మే 1 నుంచి 31 వరకు ఉచిత వేసవి క్రీడాశిక్షణ శిబిరం ఉదయం, సాయంత్రం నిర్వహిస్తామన్నారు.ఆసక్తిగల క్రీడాకారులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అజార్ పేర్కొన్నారు.

# ఎంపీగా సుధీర్ కుమార్ నే గెలిపించాలి



శాయంపేట:ఏప్రిల్ 30(వుదయంప్రతినిధి)పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా వరంగల్ బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ నే గెలిపించాలని జెడ్పి చైర్ పర్సన్ గండ్ర జ్యోతి కోరారు. మండలంలోని గట్ల కానిపర్తి, మందరిపేట, కొత్త గట్టు సింగారం గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆడపిల్లల పెళ్లిళ్లకు తులం బంగారం అని చెప్పి మహిళలను మోసగించాడన్నారు. రైతు రుణమాఫీ అని రైతులను మోసగించి ఇప్పుడు ఆగస్టు 15న మాఫీ చేస్తానని కొత్త డ్రామాకు తెరలేపి దేవుళ్ళపై ప్రమాణాలు చేస్తున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ బిజెపిలకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన ఎం జె పి విద్యార్థులు.





లక్షెట్టిపేట ఏప్రిల్ 30: (వుదయం విలేఖరి ):ఎస్ ఎస్ సి బోర్డు మంగళవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మహాత్మా జ్యోతి బా పూలే తెలంగాణ బి సి గురుకుల పాఠశాల ( బాలుర) లక్షెట్టిపేట కు చెందిన విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం తో పాటు ఉత్తమ జిపిఏ ల తో ప్రతిభ ను కనబరిచినట్లు ప్రిన్సిపాల్ గౌతమ్ కుమార్ రెడ్డి తెలిపారు . మొత్తం 67 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా 67 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో నుండి ఇద్దరు విద్యార్థులు చంద్ర మౌళి,సచిన్ కుమార్ లు 9.8జిపిఏ సాధించగా,7 గురు విద్యార్థులు 9. జిపిఏ,22 మంది 9.0 జిపిఏ మరియు ఆ పైన జిపిఏ లను సాధించారు. విద్యార్థులను , ఉత్తమ ఫలితాలు పొందేలా కృషి చేసిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ ఎం. గౌతమ్ కుమార్ రెడ్డి అభినందించారు.

# అంతర్జాతీయ కార్మిక దినోత్సవము నేడే మేడే ను జయప్రదం చేయండి.

### ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్



వర్ధన్నపేట ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి):అంతర్జాతీయ కార్మిక దినోత్సవము మే డే సందర్భంగా ఊరు ఊరు వాడవాడలో ఎర్రజెండలు ఎగురవేసి శ్రమ దోపిడికి వ్యతిరేకంగా కార్మిక రాజ్య స్థాపన కోసం సమరశీల మిలిటెంట్ పోరాటాలు చేస్తూ అమరులైన అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రతి ఒక్కరూ ప్రతిన బూనాలని. రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేసి త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ రద్దుచేసి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసేందుకు నాలుగు కోడ్ లను తెచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులు కర్షకులు రైతులు తగిన రీతిలో గుణపాఠం చెప్పాలని అన్నారు. కార్మికుల హక్కుల కోసం చికాగో అమరవీరుల అందించిన స్ఫూర్తితో రానున్న కాలములో పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు గతంలో కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం హయాములో మన్మోహన్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఉద్యమాల ద్వారా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తున్న బిజెపి ప్రభుత్వం అనేక కుట్రలు చేస్తుంది నీ అన్నారు ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని సంవత్సరములు 200 రోజులు పనులు కల్పించి కనీస వేతన చట్టం ప్రకారం రోజుకు రూ!! 800 కూలి ఇవ్వాలని పట్టణ ప్రాంతంలో ఉపాధి పనులు కల్పించాలి కార్మికులు కర్షకులు రైతులు శ్రమజీవులు అందరూ నయబుస్వామ్య పెట్టుబడిదారీ కార్పొరేట్ శక్తుల దోపిడి వ్యవస్థను అంతం చేసేందుకు శ్రమ దోపిడికి వ్యతిరేకంగా సమరశీల మిలిటెంట్ పోరాటాలలో కార్మికులు కర్షకులు శ్రమజీవులు రైతులు అందరూ కలిసి రావాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు.

# రఘునందన్ కు మద్దతుగా బిజెపి శ్రేణుల ప్రచారం



కొండపాక/వుదయం:
బిజెపి మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావుకు మద్దతుగా మండలంలోని దుద్దెడ గ్రామం 88 బూతులో బూతు ఇన్చార్జి వడ్లకొండ శ్రీహరి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రఘునందన్ రావు గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.చెప్పిన ప్రతి పని చేసే పార్టీ భారతీయ జనతా పార్టీ అని వివరించారు.కార్యక్రమంలో నాయకులు అరేపల్లె లింగం గౌడ్,ఉనూగురి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మానుకోటలో కేసీఆర్ రోడ్డు షోను విజయవంతం చేయండి.

### మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.



నర్సంపేట ,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మానుకోటలో భారీ రోడ్ షో ను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బి ఆర్ ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. 01-05-2024 (బుధవారం), సాయంత్రం 6 గంటలకు రోడ్ షో మొదలవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ శ్రేణులు, యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. కాంగ్రెస్ హామీలను నమ్మి మళ్లీ మోసపోకండి, చైతన్యం కండి నిజమైన అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత కే మీ ఓటు వేయండి. అధిక సంఖ్యలో నిధులను మంజూరు ఇచ్చి, విద్యా, వైద్య, వ్యవసాయ, వ్యాపార రంగాలలో నర్సంపేటను అగ్రగామిలో నిలబెట్టిన బిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ కి పూర్తి మద్దతును ప్రకటించాలని కోరారు.

# అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఎం జే పి పాఠశాల



శాయంపేట,ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి)మండల కేంద్రంలోని ఎం జె పి పాఠశాలలో చదువుతున్న 78 మంది విద్యార్థులు మార్చి నెలలో నిర్వహించిన పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరు కాగా మంగళవారం వెలువడిన ఫలితాల్లో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లుగా పాఠశాల ప్రిన్సిపల్ వోతే రాజ్ కుమార్ తెలిపారు.అందులో ముగ్గురు విద్యార్థులు 10/10 జీ పి ఏ సాధించగా 7గురు విద్యార్థులు 9.8 జీ పి ఏ సాధించినట్లు తెలిపారు.

# ప్రచార "పంజా" విసిరిన కాంగ్రెస్



ఊరుకొండ ,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి): వంశీ చంద్ గెలుపు – అభివృద్ధికి మలుపు నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం. మండలంలో ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో లో భారీ చేరికలు లి జడ్చర్ల ఎమ్మెల్యే " అనిరుద్ రెడ్డి " ఊరుకొండలో లో "హస్తం" ప్రచార హవా . ఊరుకొండ పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలతో ప్రచారం ప్రారంభం
లిఊరూరా.. వాడ వాడలా ప్రచార ప్రభంజనమ్ముమ్మరంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరికలు.మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల కదన రంగంలో కాంగ్రెస్ ప్రచార పంజాను విసిరింది.. అధికార పార్టీ హోదాలో జడ్చర్ల నియోజకవర్గ ఊరుకొండ పేటలో పరమ పవిత్ర దేవాలయం ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ సాధిస్తుందని భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. లిఊరువాడ జోరులి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి నేతృత్వంలో తదితర నేతలతో కలిసి మంగళవారం ఊరువాడ అంతా ఏకమై పెద్ద ఎత్తున ప్రచారం చేయడం విశేషం. ప్రచారమా ప్రభంజనమా అనే రీతిలో జరిగిన ఇంటింటి ప్రచారం దుమ్మురేపింది. ప్రతి గ్రామాన్ని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కలిసి తిరిగారు. పార్టీ శ్రేణులను ప్రచారంలో ఉత్తేజపరిచారు. ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి గెలుపుతో ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని నీగ్రామాల్లో ప్రజలకు ప్రచారం ద్వారా తెలిపారు..

# దొంతి మాధవరెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ ముఖ్య నాయకడు కాంగ్రెస్ లో చేరిక




చెన్నరావుపెట.,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి): నాయకత్వంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక నేడు చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ కేతడి వీరారెడ్డి మున్నూరు కాపు సంఘం సోషల్ మీడియా కోఆర్డినేటర్ మెండే విజేందర్ ఆధ్వర్యంలో హన్మకొండ లోని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారిని కలిసి పూల బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు పలువురు చేరిన కార్యకర్తలు చిలుకూరి వీరాస్వామి రాధారపు ఏకాంబరం జంపాల భాస్కర్ తదితరులు ఉన్నారు ఈ కార్యక్రమంలో దుగ్గొండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాసరెడ్డి జల్లి గ్రామ పార్టీ నాయకుడు జక్క వెంకన్న పలువురు పాల్గొన్నారు

# పది ఫలితాల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ



లక్షెట్టిపేట ఏప్రిల్ 30: (వుదయం విలేఖరి ): మంగళవారం ప్రకటించిన తెలంగాణ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో లక్షెట్టిపేట తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కు చెందిన కొక్కెర వైష్ణవి 10 జి పి ఏ మార్కులు సాధించినట్టు ప్రిన్సిపల్ ఎం. లలిత కుమారి తెలియజేశారు. ఉత్తీర్ణత సాధించిన 74 మందిలో.10 జిపిఏ ఒక్కరు, 9.7 జిపిఏ 5 గురు, 9.5 జిపిఏ 8 మంది, 9.3 జిపిఏ 8 మంది, 9.2 జిపిఏ 11 మంది 9.0 జిపిఏ 10 మంది, సాధించారని ప్రిన్సిపల్ తెలియజేశారు.8.0 జిపిఏ నుండి 8.9 జిపిఏ వరకు మార్కులు సాధించిన విద్యార్థినులు 23 మంది కాగా, 8 మంది విద్యార్థినులు 7.0 నుండి 7.9 జిపిఏ సాధించారని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తెలియజేశారు.
ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె. మహేశ్వరరావు జూనియర్ వైస్ ప్రిన్సిపల్ జి మౌనిక, సూపరిండెంట్ జీ. రాజు ఉపాధ్యాయునుల బృందం, తదితరులు అభినందించారు.

# మల్లురవి కోసం ఓటర్ల కాళ్ళు మొక్కిన నేత



వెల్దండ ఏప్రిల్ 30 (వుద యం ప్రతినిధి)మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అజిలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా డా,మల్లు రవిని ప్రజలందరూ ఆశీర్వదించి,లక్ష మెజారిటీతో గెలిపించాలని మహిళా ఓటర్ల కాలు మొక్కి విన్నూత్న రీతిలో ప్రచారం చేపట్టారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొనసాగుతున్న ప్రజా పాలనను దీవించినట్టే దేశ ప్రధాన మంత్రిగా రాహుల్ గాంధీ చేసే దిశగా మల్లురవిని గెలిపించి, కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ఆయన కోరారు.ఈ ప్రచారంలో కిసాన్ సెల్ తాలుకా అధ్యక్షులు పత్వత్ రెడ్డి,సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదురాం నాయక్,మల్లేష్ గౌడ్,మాజీ సర్పంచ్ లక్ష్మయ్య,అంజి,మల్లయ్య గౌడ్,జంగా రెడ్డి,చిట్టెయ్య,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.